క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే కేపీ ఎన్నికల ప్రచారం

బేస్తవారిపేట: మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం జరుగుతుందని ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి తెలిపారు. ఉదయం కొనపల్లెలోని లక్ష్మీ తిరుమలనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, కోనపల్లె, శింగరపల్లె, గలిజేరుగుళ్ల, పీవీ పురం, అక్కపల్లె, మధ్యాహ్నం బసినేపల్లె, పుల్లలచెరువు, ఖాజీపురం, పిటికాయగుళ్ల, సాయంత్రం జేసీ అగ్రహారం, ఆర్.కొత్తపల్లె, మల్లాపురం, పెద్ద ఓబినేనిపల్లెలో ఎన్నికల ప్రచారం జరుగుతుందన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేడు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రచారం

మార్కాపురం టౌన్: పట్టణంలోని 24వ వార్డు ఎల్‌ఐసీ ఆఫీసు రోడ్డులో కల్యాణ వెంకటేశ్వరస్వామి గుడి వద్ద నుంచి శుక్రవారం ఉదయం 7 గంటలకు మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని మున్సిపల్ చైర్మన్ కార్యాలయ ప్రతినిధి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీఐఐసీ చైర్మన్ వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషేర్ ఆలీబేగ్ తోపాటు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొంటారని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు హాజరుకావాలని కోరారు.

సభలకు ఆర్‌ఓ అనుమతి తీసుకోవాలి

బేస్తవారిపేట: రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు, ర్యాలీలు జరుపుకునేందుకు సువిధ ఆన్‌లైన్ పోర్టల్ లేదా ఆఫ్‌లైన్‌లో గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని అసిస్టెంట్ ఎన్నికల అధికారి బి.పద్మావతి తెలిపారు. 48 గంటల ముందు దరఖాస్తు పెట్టుకుని అనుమతి పొందిన తర్వాతే సభలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తే ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

21 మద్యం సీసాలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లతో మార్కాపురం రూరల్ ఎస్సై

మార్కాపురం రూరల్: మండలంలోని చింతగుంట్ల గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 21 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని ఆంజనేయులు అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు ఇంటిని సోదా చేయగా మద్యం దొరికిందని చెప్పారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.

26 మద్యం సీసాలు స్వాధీనం

పొదిలి: పొదిలి సమీపంలో నిర్మాణంలో ఉన్న రైల్వే వంతెన వద్ద శ్రీనివాసరావు అనే వ్యక్తి అక్రమంగా నిల్వ ఉంచిన 26 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కోటయ్య తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగం



పొదిలిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

పొదిలి: వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందని తహసీల్దార్ మహ్మద్ జియా పేర్కొన్నారు. గురువారం పొదిలిలోని పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 40 శాతం అంగవైకల్యం ఉన్నవారు, 80 ఏళ్లు నిండిన వృద్ధులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. సీడీపీఓ సుధామారుతి, నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖరరెడ్డి, వీఆర్‌ఓ కె.సుబ్బారావు, సూపర్‌వైజర్ సుభాషిణి పాల్గొన్నారు.

శేషవాహనంలో స్వామి వారి ఊరేగింపు

గిద్దలూరు రూరల్: మండలంలోని నరవ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారిని ఉదయం సూర్యవాహనంలోనూ, రాత్రి శేషవాహనంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గర్భాలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని మరువకూడదు

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



జేపీ చెరువులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

రాచర్ల: ప్రజలకు సంక్షేమ పథకాలతో మేలు చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరువకుండా ప్రతి ఒక్కరూ ఆదరించాలని మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జేపీ చెరువు, రాచర్ల, పలుగుంటిపల్లె గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులతో అయన ముఖాముఖి అయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి నేరుగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి..అని కొనియాడారు. 3 సార్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి ఎదుర్కోవడానికి ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా ఏమీ చేయలేవన్నారు. చంద్రబాబునాయుడు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా ప్రజలు ఆయన్ను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గతంలో అనేక హామీలు ప్రజలకు ఇచ్చి వాటిని అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు జగనన్నతోనే సాధ్యమవుతాయని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి బాస్కర్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులను కోరారు. జెడ్పీటీసీ పగడాల దేవి, శ్రీరంగం, జేపీ చెరువు సర్పంచ్ షేక్ ఖాశింబీ, నెమలిగుండ్లరంగ నాయకస్వామి ఆలయ చైర్మన్ కన్నసాని చిన్న ఓబులేసు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు సూర స్వామిరంగారెడ్డి, సూర పాండురంగారెడ్డి, బద్దెటి ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు పాండురంగారెడ్డి, ముత్యాల మధుసూదన్‌రావు, వెల్బుల గోవిందరాజు, మేకల నరసింహులు, డొక్కుపల్లె సుబ్బారెడ్డి, పగిడి నారాయణరెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

పేదలందరికీ న్యాయం జగనన్నకే సాధ్యం



బూచేపల్లి శివప్రసాదరెడ్డి, వెంకాయమ్మను సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



భారీగా హాజరైన ప్రజలు

- ప్రజలకు మేలు చేయాలనే అజెండా జగనన్నది
- కాళ్లు పట్టుకుని పొత్తులు పెట్టుకోవడమే చంద్రబాబు అజెండా
- 99 శాతం హామీలు అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- మేనిఫెస్టోకి గౌరవం లేకుండా ఆన్‌లైన్‌లోనే తీసేసిన ఘనుడు చంద్రబాబు
- దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

దర్శి: పేదలందరికీ న్యాయం జరగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024లో మళ్లీ అధికారంలోకి రావాలని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని తూర్పు చౌటపాలెంలో మన ఊరు మన శివన్న కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోకి వచ్చిన బూచేపల్లి కుటుంబానికి గ్రామస్తులు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు మేలు చేయాలనే ఒక అజెండాతో ప్రజల్లోకి వస్తుంటే.. చంద్రబాబు గత పాలనలో చేసింది లేక ఇకపై జనాలు నమ్మే పరిస్థితి లేక..బీజేపీ కాళ్లు పట్టుకుని పొత్తుల పెట్టుకోవడమే అజెండాగా మూడు పార్టీలను కలుపుకుని ఎన్నికలకు వస్తున్నారన్నారు. ప్రజలకు మేలు చేసే జగనన్న కావాలో.. అధికారంలోకి వచ్చినప్పుడల్లా దోచుకోవడం, దాచుకోవడం చేసే చంద్రబాబు కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. మేనిఫెస్టోని పవిత్ర గ్రంథంలా భావించి 99 శాతం హామీలు అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌తో పోటీ పడలేక 600కు పైగా అబద్ధపు హామీలు ఇచ్చి హామీలు నెరవేర్చకుండా మేనిఫెస్టోకు గౌరవం లేకుండా ఆన్‌లైన్ నుంచి తీసేయడంతో ప్రజలు చంద్రబాబును నమ్మడం లేదని, మూడు పార్టీలను కలుపుకుని వస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలకు ఇంగ్లిష్ మీడియం చదివిస్తుంటే ఓర్వలేని చంద్రబాబుకు ఆ చదువులను అడ్డుకునేందుకు కంకణం కట్టుకున్నారని చెప్పారు. పేదల పిల్లల చదువులకు పేదరికం అడ్డు రాకూడదని అమ్మఒడిని ప్రవేశ పెట్టారన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమ పిల్లలు బాగుండాలని కోరుకుంటుందని.. జగనన్న కూడా రాష్ట్రం తన కుటుంబంగా భావించి రాష్ట్రంలో పిల్లలందరూ తన సొంత పిల్లలుగా భావించి వారందరికీ మంచి ఇంగ్లిష్ మీడియం చదువులు అందిస్తున్నారని చెప్పారు. పాఠశాలల్లో విద్యార్థులకు మంచి మెనూతో కూడిన పౌష్టికాహారం అందిస్తున్నారన్నారు. దళితుల్లో పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా..అని దళితులను అవమానించిన దుర్మార్గుడు చంద్రబాబు అని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా గ్రామ గ్రామానికి సచివాలయం ఏర్పాటు చేసి మండల కేంద్రాలకు వెళ్లే పని లేకుండా వారికి గ్రామంలోనే అన్నీ పథకాలు అందేలా చర్యలు తీసుకుని గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేశారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన కుమారుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వెంకాయమ్మ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కేవీరెడ్డి, గ్రామ సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, ఎంపీటీసీ రాచపూడి రత్నం, మారం నాగిరెడ్డి, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, సాగర్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ కేవీ రెడ్డి, వైఎసార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్నపూస బాపిరెడ్డి, అంబటి వీరారెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఆర్.కరుణానిధి, భాస్కర్, ముvva శ్రీను, మూల రాజశేఖరరెడ్డి, యడమకంటి రవీంద్రారెడ్డి, మారం చెన్నారెడ్డి, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని వీడలేం

● బలవంతంగా పచ్చ కండువాలు కప్పారు

యర్రగొండపాలెం:

తమను మభ్యపెట్టి టీడీపీ నాయకులు పచ్చ కండువాలు కప్పారని, తాము వైఎస్సార్ సీపీని వీడలేమని పుల్లలచెరువు మండలం వెంకటరెడ్డిపల్లెకు చెందిన రైతు, స్థానిక తిరుమలగిరి కాలనీకి చెందిన గిరిజనులు అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వారు నియోజకవర్గ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌ను కలిసి తమ ఆవేదన వ్యక్త పరిచారు. తాము ప్రారంభం నుంచి జగనన్న పార్టీలోనే ఉన్నామని, ఆయన అంటే ఎనలేని అభిమానమని వారు తెలిపారు. తమకు మాయమాటలు చెప్పి టీడీపీ కార్యాలయానికి పిలుచుకొని వెళ్లారని, అక్కడ ఇష్టం లేకున్నా పచ్చ కండువాలు కప్పి తామందరం టీడీపీలో చేరినట్లు ప్రకటించారని తిరుమలగిరి కాలనీకి చెందిన కుడుమల వెంకటేశ్వర్లు, భూమని వీరన్న, కుడుముల శివ, కుడుముల శ్రీను, పులిచెర్ల వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డిపల్లెకు చెందిన హనుమంతరావు అన్నారు. తిరిగి పార్టీలో చేరిన వారికి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి చంద్రశేఖర్ పార్టీలోకి ఆహ్వానించారు.



ఇజ్రాయిల్‌పేటకు చెందిన నాయకులతో ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

ఇజ్రాయిల్‌పేట నుంచి చేరికలు

స్థానిక ఇజ్రాయిల్‌పేటకు చెందిన టీడీపీ వార్డు సభ్యుడు సన్నెపోగు నాగరాజు, సన్నెపోగు ఫిలిప్, సన్నెపోగు నాగార్జున, పూర్ణగంటి అబ్రహం, పల్లె లాజర్ టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి నర్రెడ్డి వెంకటరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, నాయకులు రావూరి సుబ్బారావు, సుందరరావు, కనకారావు, బి.బాలచెన్నయ్య పాల్గొన్నారు.

మేము సిద్ధం..మా బూత్ సిద్ధం!



మల్లంపేట ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు

దొనకొండ: మండలంలోని మల్లంపేట పంచాయతీ 28వ బూత్‌లో మేము సిద్ధం.. మా బూత్ సిద్ధంగా ఉందని గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమం అందిస్తోందని గుర్తు చేశారు. సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా జగనన్న ముందుకు నడుస్తున్నారని ఓటర్లకు వివరించారు. దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. నాయకులు కాలూరి రమణయ్య, దూదేకుల ఇస్మాయేల్, గుమ్మా ఆదినారాయణ, బత్తుల శ్రీను, యరగొర్ల బాలకృష్ణ, చింతగుంట్ల నాగార్జున, ముడమంచు చిన్న మునలయ్య, వెంకటరాములు, కోట్ల విల్సన్, ప్రభుదాసు, బాలచెన్నయ్య, పోలయ్య పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే జగనే రావాలి

- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు
- హారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు



రాగసముద్రంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అన్నా

తర్లుపాడు: రాష్ట్రంలో సంక్షేమం కొనసాగాలంటే మరోమారు సీఎంగా వైఎస్ జగన్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. గురువారం మండలంలోని రాగసముద్రం, మంగళకుంట, తాడివారిపల్లి, సూరేపల్లి, చెన్నారెడ్డిపల్లి, జగన్నాథపురం గ్రామాల్లోఆయన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నూరు శాతం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నెరవేర్చినట్లు చెప్పారు. అబద్ధపు హామీలతో మరోసారి జనాలను మోసగించేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని, ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సూరేపల్లిలో సర్పంచ్ నవ్య రమణయ్య, ఎంపీటీసీ అంకయ్య, చెన్నారెడ్డిపల్లి సర్పంచ్ సుబ్బమ్మ, ఎంపీటీసీ వెంకటయ్య, మాజీ సొసైటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, జగన్నాథపురం సర్పంచ్ వెంకటరెడ్డి, రాగసముద్రం సర్పంచ్ రమణారెడ్డి, వైస్ సర్పంచ్ శాంతారావు, మహేష్ రెడ్డి, మంగళకుంటలో సర్పంచ్ గుమ్మా రాజేంద్ర ప్రసాద్, వైస్ ఎంపీపీ కె సుజాత, తాడివారిపల్లి సర్పంచ్ జాన్‌రత్నం, వైస్ సర్పంచ్ మేకల జనార్దన్‌రెడ్డి ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులివ్వగా, యువకులు బాణసంచా కాల్చి అన్నాకు స్వాగతం పలికారు. ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ ఇందిరా హనుమారెడ్డి, మాజీ ఎంపీపీ గాయం శ్రీనివాసరెడ్డి, పార్టీ అధ్యక్షుడు మురారి, వైస్ ఎంపీపీలు సుజాత, చెన్నకేశవులు, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామచంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు ప్రమీలారెడ్డి, సర్పంచ్‌లు ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి, శిరీష దాస్, పెద్దమస్తాన్, కాశయ్య, దాసయ్య, టి మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి, శేషయ్య, ఎబినేజర్, శివన్నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘించొద్దు



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావు

దర్శి: ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించొద్దని దర్శి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావు సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్వరరావు మాట్లాడారు. ఈ నెల 16వ తేదీన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు అనుగుణంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు విధిగా పాటించాల్సిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తెలియజేశారు. వివిధ అనుమతుల కోసం సువిధ పోర్టల్లో దరఖాస్తు చేసుకున్న తర్వాత పోలీస్, మున్సిపల్, పంచాయతీ, ఎలక్ట్రిసిటీ, ట్రాన్స్‌పోర్ట్, ఫైర్, ఆర్‌అండ్‌బీ శాఖల అనుమతులు తీసుకోవాలని చెప్పారు. ఆ తర్వాత రిటర్నింగ్ అధికారి అనుమతులు ఇచ్చే విధానం గురించి వివరించారు. ఎంసీసీని విధిగా పాటించాలని కోరారు. తహసీల్దార్ సుజాత, అధికారులు, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కొమరోలు: రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రభావితం చేయకూడదని తహసీల్దార్ మల్లికార్జుననాయుడు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సమావేశాలు, ర్యాలీలు నిర్వహించే 48 గంటల ముందు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి అనుమతులు తీసుకోవాలని తెలిపారు. సువిధ యాప్ ద్వారా తప్పనిసరిగా పర్మిషన్ పొందాలన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలకు వేర్వేరుగా అనుమతులు పొందాలన్నారు. ఎన్నికల కోడ్‌ను ఎవరూ ఉల్లంఘించకూడదని తెలిపారు. రోజూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల్లోపు ఎన్నికల ప్రచారం నిర్వహించాలన్నారు. 10లోపు వాహనాలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడానికి అనుమతిస్తామన్నారు. ప్రార్థన మందిరాలు, దేవాలయాలు, పాఠశాలల్లో రాజకీయ సమావేశాలు నిర్వహించ రాదన్నారు. ఏ రాజకీయ పార్టీ నాయకుడు వ్యక్తిగత దూషణలకు పాల్పడకూడదని తెలిపారు.

ఎంపీడీఓ నరసింహారావు, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కంభం: అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల ప్రచారానికి, ర్యాలీలు, సభలు నిర్వహించుకోడానికి సువిధ ఆన్‌లైన్ పోర్టల్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా 48 గంటల ముందు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని కంభం, అర్థవీడు మండలాల తహసీల్దార్‌లు రామయ్య, అత్తార్ నాయబ్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతులు తీసుకోకుండా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గిద్దలూరు రూరల్: నిబంధనలు పాటిస్తూ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి డి.నాగజ్యోతి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సెక్టార్ అధికారులు, అన్ని పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి అధికారి ఎన్నికల సమయంలో ఎంతో అప్రమత్తంగా మెలగాలన్నారు. ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ సమయంలో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ విధులు నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందన్నారు. రాజకీయ పార్టీ నాయకులు అధికారులకు సహకరిస్తూ పోలింగ్‌కు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఈవీఎం యంత్రాలపై పూర్తి అవగాహన కల్పించారు. తహసీల్దార్ సిద్ధార్థ, ఎలక్షన్ డీటీ భారతీబాయ్, రాజకీయపార్టీ నాయకులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి



మహిళలతో కలిసి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేపీ సతీమణి కల్పన

గిద్దలూరు రూరల్: జగనన్న ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి ఉంటుందని గిద్దలూరు సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ, టీచర్స్ కాలనీల్లో ఆమె గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలని, గిద్దలూరులో నాగార్జునరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని కోరారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల గురించి ఇంటింటా ప్రచారం చేశారు. తొలుత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వైస్ చైర్మన్లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపికా, మార్కెట్ యార్డు మాజీ చైర్మన కోటా నరసింహులు, జిల్లా క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షుడు గోనె రంజిత్‌కుమార్, కౌన్సిలర్లు, రిబ్కా, దొంతా లక్ష్మీదేవి, మానం బాలిరెడ్డి, ఎమ్మెల్యే అక్క పద్మ, కంచిపల్లె సర్పంచి సమాధుల రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ మస్తాన్‌వలి, బండారు నిర్మలాదేవి, గుళ్లా రామకృష్ణారెడ్డి, భూపాల్‌రెడ్డి, సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

డాక్టర్ రత్నం సేవలు అభినందనీయం



డాక్టర్ రత్నాన్ని సన్మానిస్తున్న జిల్లా వైద్యాధికారి రాజ్యలక్ష్మి

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని తూర్పు గంగవరం ప్రాథమిక పాఠశాలలో డాక్టర్‌గా పనిచేసిన బంక రత్నం సేవలు అబినందనీయమని జిల్లా వైద్యాధికారి రాజ్యలక్ష్మి గురువారం తెలిపారు. తూర్పుగంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏడేళ్లు వైద్యాధికారిగా పనిచేసిన రత్నం ఇటీవల ఉన్నత విద్య కోసం వెళ్లారు. ఆయన సేవలను గుర్తించిన స్థానిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించి వారి మన్ననలు పొందిన డాక్టర్ ఉన్నత విద్య ద్వారా మెరుగైన సేవలు అందించాలని కోరారు. వైద్య వృత్తితో ప్రజలకు దగ్గరై వారి మన్ననలు పొందడం మనందరం గర్వించదగిన విషయమన్నారు. తోటి ఉద్యోగులను సమన్వయం చేసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించి ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు తీసుకొచ్చినట్లు చెప్పారు. అనంతరం రత్నాన్ని శాలువాతో సన్మానించారు. వైద్యాధికారులు శ్రీకాంత్‌రెడ్డి, మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్



చైతన్యను సన్మానిస్తున్న కళాశాల సిబ్బంది

మార్కాపురం: ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ అన్నా కృష్ణచైతన్య పేర్కొన్నారు. బుధవారం కళాశాల ఈసీఈ విభాగంలో ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చైతన్య మాట్లాడుతూ.. తల్లిదండ్రుల కలలను నెరవేర్చే దిశగా విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు. ర్యాగింగ్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే బంగారు భవిష్యత్తును కోల్పోతారని హెచ్చరించారు. అనంతరం ఆయనను విద్యార్థులు, సిబ్బంది సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రంగనాయకులు, ఏఓ బి.ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ పీఓ అనీల్‌కుమార్, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.